ఘనంగా జాతీయ గణిత దినోత్సవం


ఎస్ఎస్ తాడ్వాయి: గణిత ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న హెచ్ఎం


ములుగు రూరల్: సైన్ రైజర్స్ హై స్కూల్‌లో..


కాటారం: గణితశాస్త్ర నమూనాను పరిశీలిస్తున్న డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి

ములుగు రూరల్: మండలంలోని దేవగిరిపట్నం మైనారిటీ గురుకుల పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ మాట్లాడుతూ.. గణితం నిజ జీవితంతో ముడిపడి ఉంటుందని అన్నారు. విద్యార్థులకు గణితం అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేపట్టాలని అన్నారు. అనంతరం పాఠశాల గణిత ఉపాధ్యాయురాళ్లను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాళ్లు పాల్గొన్నారు.

సైన్ రైజర్స్ హై స్కూల్‌లో..
జాతీయ గణిత దినోత్సవం వేడుకలను జిల్లాకేంద్రంలోని సైన్ రైజర్స్ హై స్కూల్ ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాల గణిత ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపల్ పెట్టెం రాజు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పులమాల వేసి నివాళులర్పించారు. అనతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త, గణిత విశ్లేషకుడు శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజును గణిత దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. పాఠశాల గణిత ఉపాధ్యాయులు మహేష్, పూర్ణచందర్, లావణ్య, సుమలత, సోనాలికలను సన్మానించారు. వైస్ ప్రిన్సిపాల్ జనార్ధన్, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

కాటారం: విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించి దేశం గర్వించదగిన మేధావులుగా ఎదగాలని కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన మ్యాథ్స్ ఫెయిర్‌కు డీఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు రూపొందించి ప్రదర్శించిన పలు గణితశాస్త్ర ప్రాజెక్టులు, వివిధ నమూనాలను ఎస్సై అభినవ్‌తో కలిసి డీఎస్పీ పరిశీలించి మాట్లాడారు. ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు గణితంలో రాణిస్తూ అన్ని అంశాలపై పట్టు సాధించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతం నుంచి నిరంతర కృషితో ప్రపంచం గర్వించే శాస్త్రవేత్తలుగా ఎదిగిన రామానుజన్, అబ్దుల్‌కలాం వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. మ్యాథ్స్ ఫెయిర్‌లో విజేతలుగా నిలిచిన వారికి ఎంపీపీ పంతకాని సమ్మయ్య బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్‌రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు బీఏరావు, వెంకట్రాజం, కాంగ్రెస్ యూత్ నాయకుడు కదారి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం
మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, వివేకనంద, కేంబ్రిడ్జి పాఠశాల, దామెరకుంట సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణితశాస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో శ్రీనివాస రామానుజన్ కృషి, గణితం గొప్పదనాన్ని చాటి చెప్పేలా కార్యక్రమాలు చేపట్టారు. కేంబ్రిడ్జి పాఠశాలలో 1729 ఆకృతిలో, కేజీబీవీలో టమోటాలతో మ్యాథమెటిక్స్ డే ఆకృతిలో విద్యార్థులు ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో కేజీబీవీ ప్రిన్సిపాల్ సునీత, దామెరకుంట పాఠశాల ప్రిన్సిపాల్ విజయ లలిత, వివేకనంద, కేంబ్రిడ్జి కరస్పాండెంట్‌లు వలుస వెంకటేశ్వర్లు, తాటి శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిట్యాల: ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కాకతీయ హైస్కూల్ కరస్పాండెంట్ ఎండి.రాజ్‌మహ్మద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్‌లో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించి గెలిపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆఫీజ్, శివ రాజ్ భాస్కర్, సంపత్, సనంద, తేజస్విని, శైలజ, పరమేశ్వరి, రజిత తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల ఉన్నత పాఠశాలలో..
మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలోగణిత శాస్త్రజ్ఞులు శ్రీనివాస్ రామానుజన్ జయంతి, గణిత దినోత్సవ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీరాం రఘుపతి, రాం నారాయణ, రాజమౌళి, నీలిమ, విజయ, సదయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.


ములుగు రూరల్: రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయినులు

రేగొండ: ప్రతి విద్యార్థి శ్రీనివాస రామానుజన్‌ని స్ఫూర్తిగా తీసుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని రామన్నగూడెంతండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కామిడి సతీష్ రెడ్డి అన్నారు. రామానుజన్ జయంతి జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. గణిత శాస్త్రంలో ఆర్యభట్ట, భాస్కరచార్యులు తర్వాత భారతదేశానికి గొప్ప పేరు తెచ్చిన మేధావి శ్రీనివాస రామానుజనని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణితం పైన క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. టీచర్ కుసుమ వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహదేవపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గణిత అధ్యాపకుడు రమేష్ మాట్లాడుతూ.. 0 (సున్నా) విలువను ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి రామంనుజన్ అన్నారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు రాజు, రాజేందర్, రజిత, మున్నయ్య, రవీందర్, మాధురి, విద్యార్థులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

దివ్యాంగుడికి వీల్ చైర్ బహూకరణ



గోవిందరావుపేట: మండలంలోని పస్రా గ్రామంలోని హరిజన వాడకు చెందిన గడ్డం సారయ్య కుమారుడు దివ్యాంగుడు గడ్డం భాస్కర్ నడవలేక ఇబ్బందులుపడుతున్న విషయం తెలుసుకున్న భూక్య సక్కునాయక్ దంపతులు చేయూతనందించారు. శుక్రవారం రూ.10 వేల విలువ గల వీల్ చైర్‌ను బహూకరించారు. దీంతో సారయ్య, భాస్కర్‌లు సక్రు నాయక్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా రాజునాయక్, శ్రీను, యాకూబ్, రాంబాబు, శ్యాం, పోషాలు, సదయ్య, సుమలత, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

హరీశ్‌రావును కలిసిన ఎంపీపీ



ములుగు: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును ఎంపీపీ దంపతులు గండ్రకోట శ్రీదేవిసుధీర్‌యాదవ్ హైదరాబాద్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సిద్దిపేట ఎమ్మెల్యేగా ఏడవసారి గెలిచిన హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

సైక్లింగ్ క్రీడలో రాణించాలి



ములుగు: సిద్దిపేట జిల్లాలో జరగనున్న సైక్లింగ్ క్రీడలో రాణించి జిల్లా పేరును నిలబెట్టాలని జిల్లా సైక్లింగ్ అసోషియేషన్ గౌరవ అధ్యక్షుడు బాదం ప్రవీణ్‌కుమార్ సూచించారు. శుక్రవారం పోటీలకు వెళ్తున్న క్రీడాకారులకు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్‌లో ఆయన టీ షర్టులను అందించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయిలో పాల్గొనేలా ప్రాక్టిస్ చేయాలని అన్నారు. రాబోయే తరానికి దిక్సూచిలా నిలబడాలని అన్నారు. తన వంతు సాయం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని అన్నారు. కార్యక్రమంలో బోడ రఘు, కోగిల రాంబాబు, రాజు, రాజేందర్, శ్రావణ్, ఎస్ఎస్‌యూఐ జిల్లా నాయకుడు శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బంద్ ప్రశాంతం



వాజేడు: మావోయిస్టులు పిలుపునిచ్చిన భారత్ బంద్ వాజేడు మండలంలో శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలో బంద్ ప్రభావం మాత్రం కనపడలేదు. ఆటోలు యథావిధిగా నడిచాయి. వాజేడు ఎస్సై వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో పోలీసులు జగన్నాథపురం జంక్షన్‌లో వాహన తనిఖీలను నిర్వహించారు. ప్రతీ వాహనాన్ని సోదాలు చేశారు.

వాహనాల తనిఖీ



వెంకటాపురం(కె): మండల పరిధిలోని సూరవీడు పంచాయతీ విజయపూరి కాలనీ సమీపంలోని కొత్తపల్లి క్రాస్ రోడ్డు వద్ద వెంకటాపురం ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. మావోయిస్టులు భారత్ బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి వచ్చి వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పూర్తి సమాచారాన్ని సేకరించి పంపిస్తున్నారు. ఈ తనిఖీల్లో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

పుస్తకాల పంపిణీ

వాజేడు: మండల పరిధిలోని జంగాలపల్లిలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో యువతరం యూత్ అసోసియేషన్, చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఫ్రీడమ్ ఫైటర్ పుస్తకాలను శుక్రవారం అందించారు. విద్యార్థులు చక్కగా చదువు కోవాలని అలాంటి వారికి తాము చేయూత నిస్తామని యువతరం యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు దశరథం, చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సాయి ప్రకాశ్ తెలిపారు.

ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందిస్తున్న సభ్యులు

ములుగు రూరల్: మండలంలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన బిజ్జి నాగేశ్వర్‌రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను శ్రీ సాయిబాబా మహిళా సంఘం సభ్యులు శుక్రవారం పరామర్శించి రూ.3 వేల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు రజిత, లక్ష్మీ, సారక్క, కాంతమ్మ, వసంత, సమ్మక్క, రమాదేవి, సరిత పాల్గొన్నారు.

నేడు ఉత్తర ద్వార దర్శనం

రేగొండ: కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు(శనివారం) ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఈఓ బిల్లా శ్రీనివాస్ శుక్రవవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం పూల సేవ అనంతరం ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తామన్నారు.

స్వీట్ల పంపిణీ

మహదేవపూర్: మండలంలోని అంబట్‌పల్లి, సూరారం, రాపల్లికోట, ఎనుకపల్లి, కిష్టరావుపేట గ్రామాల్లోని పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకల సందర్భంగా శుక్రవారం పాఠశాలల్లోని విద్యార్థులకు పాస్టర్ల ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. పాస్టర్లు ప్రకాశ్, సురేష్ పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక


ఎన్నికైన కమిటీ సభ్యులు

చిట్యాల: మండల రేషన్ డీలర్ల కమిటీ శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ముకిరాల విజయ శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శిగా బొల్లెపల్లి దేవేంద్ర, ఉపాధ్యక్షుడిగా దూడపాక సాంబయ్య, కోశాధికారిగా వెలకంటి ఉమాదేవి, ప్రచార కార్యదర్శిగా మాదాసు భద్రమ్మ ఎన్నికైయ్యారు.

లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు పెంచాలి


నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ శంకర్‌నాయక్

కాటారం: హరితహారంలో భాగంగా 2023–24 సంవత్సరానికి సంబంధించి లక్ష్యానికి అనుగుణంగా గ్రామ పంచాయతీల్లో మొక్కల పెంపకం చేపట్టాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో నిర్వహిస్తున్న నర్సరీల ఏర్పాట్లను ఎంపీడీఓ పరిశీలించారు. 24 గ్రామపంచాయతీల్లో 2,40,000 బ్యాగుల్లో ఎర్రమట్టి, ఎరువులను కలిపి నింపాలని సూచించారు. ఎర్రమట్టి, ఎరువులను సరైన మోతాదులో జల్లెడ పట్టి కలిపి పాలిథీన్ బ్యాగులలో నింపాలని తెలిపారు. వెయ్యి బ్యాగులకు ఒక బెడ్ తయారు చేసి ఒక్కొక్క బెడ్‌కు మధ్య కనీసం ఒక మీటరు దూరం ఉండేలా జాగ్రత్త పడాలని సూచించారు. అవసరమైన విత్తనాలు నాటి అవి ఎక్కువ మొత్తంలో మొలకెత్తేలా చేస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి నర్సరీలో ఉదయం, సాయంత్రం షవర్ ద్వారా వాటర్ పట్టాలని ఆదేశించారు. ఎంపీడీఓ వెంట ఏపీఓ వెంకన్న పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన అవసరం


ప్రచారం చేస్తున్న అధికారులు

గోవిందరావుపేట: సంక్షేమ పథకాలు, ప్రాముఖ్యతపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని గోవిందరావుపేట ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ సూర్య ప్రకాశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని చల్వాయిలో వికసిత్ భారత యాత్ర కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాదారులు తప్పని సరిగా బ్యాంక్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ రాజీవ్ ఆరోగ్య శ్రీ , ఆరోగ్య మిత్ర రమేష్ మాట్లాడుతూ.. ఆరోగ్య శ్రీలో 1672 రోగాలకు ఉచిత వైద్యం పొందవచ్చని తెలిపారు. ఆర్యోగశ్రీ పథకం ద్వారా రూ.10లక్షల వరకు ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం పొందవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీసర్ రాజకుమార్, ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్‌రావు, ప్రవీణ్‌కుమార్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

మజీద్‌కు దూరంగా ఏర్పాటు చేయాలి


కార్యదర్శికి వినతిపత్రం ఇస్తున్న ముస్లింలు

మల్హర్: తాడిచర్లలో వైన్స్‌షాపును మజీదుకు దూరంగా ఏర్పాటు చేయాలని ముస్లింలు ఎక్సైజ్ అధికారులను డిమాండ్ చేశారు. వైన్స్‌షాప్ ప్రదేశాన్ని మార్చాలని కోరుతూ.. ఎంపీడీఓ, తహసీల్దార్, కార్యదర్శికి శుక్రవారం ముస్లింలు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుడి, బడి, మజీద్‌లకు 100 మీటర్ల దూరంలో వైన్స్ షాపులను ఏర్పాటు చేయాలని నింబంధనలు ఉన్నప్పట్టికి మజీదుకు 65 మీటర్ల దూరంలోనే వైన్స్ షాపు ఏర్పాటుకు ఎక్సైజ్ అధికారులు అనుమతులు ఇచ్చినట్లు వినతిలో పేర్కొన్నారు. ఇప్పటికైన జిల్లా అధికారులు స్పందించి అనుమతులు ఇచ్చిన వైన్స్ ప్రదేశాన్ని పరిశీలించి మజీద్‌కు దూరంగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయాబ్‌ఖాన్, అజ్మత్ అలీ, అబ్దుల్ రహీమ్, గౌస్, రాజ్‌మహ్మద్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ


పరామర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

టేకుమట్ల: మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొల్లికొండ చిన్న రాజయ్య కుమారుడు ఆకాశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య, జిల్లా, మండల నాయకులు వైనాల రవీందర్, దాసారపు సదానందం, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, నాంపెల్లి వీరేశం, బండి రవీందర్, శాస్త్రాల కిరణ్, వంగ నరేష్, కిరణ్‌రావు, సంపత్, క్రాంతి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జ్యోతి

ఎస్ఎస్‌తాడ్వాయి: హక్కులు, చట్టాలపై విద్యార్థుల తల్లిదండ్రులు, బాలలు అవగాహన కలిగి ఉండాలని పాఠశాల హెచ్ఎం వెంకన్న అన్నారు. శుక్రవారం మండలంలోని బీరెల్లిలోని జెడ్పీ పాఠశాలలోని విద్యార్థులకు వీడియోగ్రఫీల ద్వారా బాల్య వివాహలు, బాలలపై లైంగిక వేధింపులు నుంచి రక్షించేందుకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు చెడువ్యాసనాలకు దూరంగా ఉండి మంచి అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ జ్యోతి మాట్లాడుతూ.. బాల్య వివాహలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై లైంగిక వేధింపులు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మంచి అలవాట్లు నేర్చుకునే పద్ధతులను వీడియోగ్రఫీల ద్వారా అవగాహన కల్పించారు. గ్రామాల్లో పిల్లల అభివృద్ధి కోసం గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేశారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098కి కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఎన్నికల బరిలో టీబీజీకేఎస్

భూపాలపల్లి అర్బన్: ఈ నెల 27న నిర్వహించే గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బరిలో ఉంటుందని యూనియన్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు బడితెల సమ్మయ్య తెలిపారు. శుక్రవారం ఏరియాలోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనియన్‌లో కొన్ని మార్పులు మాత్రమే జరిగాయన్నారు. ముఖ్య నాయకులపై వచ్చిన ఆరోపణలతో వారిని పక్కన పెట్టినట్లు తెలిపారు. కార్మికులు, యూనియన్ నాయకులు అధైర్యపడవద్దన్నారు. రాబోయే రోజుల్లో కార్మికులకు అందుబాటులో ఉండి పోరాటాలు నిర్వహించి కార్మికులకు హక్కులను సాధించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కార్మికులకు అనేక హక్కులు, సౌకర్యాలు కల్పించడ జరిగిందన్నారు. ఈ సమావేశంలో నాయకులు మధు, నరేష్, శశికాంత్, సురేష్, కిరణ్, అనిల్ పాల్గొన్నారు.

అప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకించండి


మాట్లాడుతున్న తుమ్మల వెంకట్‌రెడ్డి

గోవిందరావుపేట: కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక నియంతృత్వ పోకడలను వ్యతిరేకించండి అని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పస్రాలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో ఇటీవల కాలంలో పొగబాంబు ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ప్రజాస్వామ్య విధంగా అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం సరికాదని అన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా 147 మంది పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేసి నల్లా చట్టాలను ఆమోదించుకున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆగిరెడ్డి, చిట్టిబాబు, రాజేష్, మురళి, పురుషోత్తం రెడ్డి, రాజు, రాజేశ్వరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పురుగు మందుల స్వాధీనం


మందులను చూపిస్తున్న అధికారులు

కాళేశ్వరం: మండలంలోని కాళేశ్వరం అంతర్‌రాష్ట్ర వంతెన సమీపంలో నకిలీ పురుగుల మందులను వ్యవసాయ అధికారులు, పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. కొన్ని రోజులుగా కాళేశ్వరం చుట్టు పక్కల గ్రామాల్లో అనుమతులు లేని నాసిరకం మందులను రైతులకు విక్రయిస్తున్నారు. ఈక్రమంలో అద్దె రూంలో ఓ వ్యక్తి మందులను విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు అధికారులు దాడులు నిర్వహించి నకిలీ మందులను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నరిసింహారెడ్డి అనే వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఫిజిటల్ సేవలతో రైతులకు మేలు


మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

చిట్యాల: ఫిజిటల్ సేవల ద్వారా రైతులకు మేలు జరుగుతుందని ఈఈఐ డైరెక్టర్ డాక్టర్ ఎం.జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గుంటూరుపల్లి గ్రామంలో ఎక్స్‌టేషన్, ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్, ఎవర్‌గ్రీన్ ఎనర్జీ ప్రైవేటు లిమిటెడ్ అధికారులు నాబార్డు ఆర్థిక సాయంతో రైతులకు అవగాహన సదస్సు, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మొబైల్ అగ్రి సపోర్టు సర్వీస్ సేవలను అందించే విధంగా రైతులకు ప్రదర్శించారు. రైతులకు మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్షల అవశ్యకత వాతావరణం ద్వారా రైతులు శాస్త్రవేత్తలతో చర్చించే సదుపాయం, వ్యవసాయంలో డ్రోన్ పద్ధతి వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.శిరీష, డా.ప్రసాద్‌రావు, ఏడీఏ విజయభాస్కర్, డా.దీలీప్ కుమార్, రవి కుమార్, తిరుపతి సంజీవరావు, రాణి, సర్పంచ్ పువ్వటి రాణి వెంకన్న, ఏఓ శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓలు సన్నీ, రమణకుమార్, సందీప్, నాగరాజ్, సుమంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

‘కబ్జాదారులపై చర్యలేవి?’

మంగపేట: మండలంలోని మల్లూరు రెవెన్యూ పరిధిలోని కోడలు చెరువులో శిఖం భూముల అన్యాక్రాంతంపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై అంతర్యం ఏమిటని మల్లూరు పెసా మొబలైజర్ తాటి విజయ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. 2022 సంవత్సరంలో చెరువు శిఖం భూములను అక్రమార్కులు కబ్జా చేశారని ఆయా భూములకు కొందరు రెవెన్యూ అధికారులు వంత పాడుతూ పట్టాలను చేసి బోరు బావులకు, విద్యుత్ సరఫరా కోసం స్తంభాలను వేయడానికి అనుమతులను ఇచ్చారని ఆరోపించారు. సమగ్ర విచారణ చేపట్టి చర్యలను తీసుకోవాలని లిఖిత పూర్వకంగా అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదన్నారు. కలెక్టర్ స్పందించి చెరువు శిఖం భూములకు అక్రమ పట్టాలను ఇచ్చిన రెవెన్యూ అధికారులపై చర్య తీసుకొని శిఖం భూములను కాపాడాలని కోరారు. లేని పక్షంలో చెరువు ఆయ కట్టు పరిధిలోని గిరిజన రైతులతో ఆందోళన చేపట్టనున్నట్లు హెచ్చరించారు.